నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
15 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# అమరావతి పనులు పరుగులు పెట్టించేలా ప్లాన్..!

3 లో



- కీలక దశలో టెండర్ల ప్రక్రియ
- మూడేళ్లలోగా ముఖ్య నిర్మాణాలు పూర్తి
- త్వరితగతిన పనులు చేసే కాంట్రాక్టర్లకే టెండర్లలో చోటు
- బ్లాక్ లిస్ట్ లో ఉన్న కాంట్రాక్టర్లకు నో ఎంట్రీ
- అమరావతికి.నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- నిర్మాణాలకు ప్రత్యేక టైం టేబుల్ రూపకల్పన

అమరావతి మహానగర నిర్మాణం పనులు పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం నిర్మాణాత్మక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం కీలకమైన పలు పనులు టెండర్ దశలో ఉన్నాయి. టెండర్లు ఓకే కాగానే వేగంగా పనులు ప్రారంభించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు సి ఆర్ డి ఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు. రానున్న మూడేళ్లలో రాజధాని నగరాన్ని ప్రజలకు చూపించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చింది. ఈ నిధులతో ప్రజలు ఆకాంక్షిస్తున్న అమరావతిని. సాకారం చేయాలని భావిస్తున్నారు. మూడేళ్లలో మహానగరం ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న పనులు ఖరారైన వెంటనే పరుగులు పెట్టించాలని చూస్తోంది. ఏ సమయంలో ఏ పనులు పూర్తి చేయాలో కూడా ఒక టైం టేబుల్ ను నిర్ణయించారు. దీని ప్రకారం చక చకా నిర్మాణాలు పూర్తిచేయాలని పట్టుదలతో ఉన్నారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన నిర్లక్ష్యం ఇప్పుడు ఉండకూడదని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీచేసింది. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేశారా పక్కాగా ప్లాన్ చేశారు. చిత్తశుద్ధితో పనిచేసే కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే బ్లాక్ లిస్ట్ లో ఉన్న కాంట్రాక్టర్లకు అమరావతి నిర్మాణానికి సంబంధించి ఏ ఒక్క పనిని కూడా అప్పగించరాదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## స్లాట్ బుక్ చేస్తే త్వరలో రిజిస్ట్రేషన్

### రిజిస్ట్రేషన్లపై సర్కార్ నిర్ణయం - వెయిటింగ్స్‌కు చెక్ ...!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్తుల రిజిస్ట్రేషన్ల విషయంలో పెను మార్పులు చోటు చేసుకుంటు న్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ మేరకు భారీ మార్పులు చేపడుతోంది. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మారుతున్న వినియోగదారుల అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇదే క్రమంలో ప్రభుత్వం మరో సంచలన ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే సబ్–రిజిస్ట్రార్ ఆఫీసుల్లో బ్రిటీష్ కాలం నాటి రెడ్ టేబుల్ పోడియం వ్యవస్థను తొలగించింది. అధికార దర్పానికి చిహ్నంగా ఉన్న ఆ పోడియాలను తొలగించింది. అలాగే రిజిస్ట్రేషన్ల విలువల్లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే వినియోగదారులకు పడిగాపులు లేకుండా చేసేందుకు మరో ఉత్తర్వు జారీ చేసింది.

## క్వారీ తిరునాళ్ళకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయండి





### జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

మహాశివరాత్రి సందర్భంగా వడ్లమూడి క్వారీ తిరుణాళ్లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్లమూడి గ్రామ క్వారీ వద్ద వేంచేసిన శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 26వ, తేదీన మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న క్వారీ తిరునాళ్ళకు చేయవలసిన బందోబస్తు గుడి వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు.భారీ కేడింగ్, గుడి చుట్టూ ఫెన్సింగ్, ట్రాఫిక్ మళ్లింపులు, ప్రభలు నిలుపు ప్రదేశాలు మొదలగు వివిధ అంశాల గురించి పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ వారితో చర్చించారు. సామాన్య భక్తులకు, సందర్శకు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలలో పర్యటించి పొంగళ్ళు నైవేద్యాలు సమర్పించి ప్రదేశం, ప్రభలు నిలుపు ప్రదేశాలు, చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు మిగతా 3వ పేజీలో

## వల్లభనేని వంశీమోహన్ అరెస్ట్ హర్షించదగ్గ విషయం



**గుంటూరు, మేజర్ న్యూస్** :గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఎంతో సంతోషంగా ఉన్నారని.అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, కందుల వేణు వర్ధన్ అన్నారు శుక్రవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ తనకు రాజకీయభిక్ష పెట్టిన తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేయించాడని ఎన్టీఆర్ , చంద్రబాబు కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలకు తెగబడ్డాడని వంశీ పై కందుల ఆగ్రహం వ్యక్తం చేశారు వంశీ లాంటి వారు సమాజంలో ఉండటానికి అసలు అనర్హులని మూడవ కంటికి తెలియకుండా నేరం చేయడంలో వంశీని మించినవారు రాష్ట్రంలోనే ఎవరు ఉండరని కందుల తెలిపారు గన్నవరం టీడీపీ పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేసే సత్యవర్ధన్ టీడీపీ కార్యాలయం పై దాడి జరిగినప్పుడు వంశీ అతని అనుచరులపై సత్యవర్ధన్ ఫిర్యాదు చేశాడని ఆ కేసులో అరెస్ట్ అవుతాననే భయంతో వంశీ సత్యవర్ధన్ ను బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకునేలా చేశాడని కందుల మండిపడ్డాడు ఒక సాధారణ వ్యక్తిని బెదిరించి అతనిచ్చిన ఫిర్యాదును వెనక్కు తీసుకునేలా చేయవలసిన అవసరం ఏమి ఉన్నది అని కందుల ప్రశ్నించారు వైసీపీ నేతల విషయంలో కూటమి ప్రభుత్వం చట్టప్రకారమే వ్యవహరిస్తుందని తప్పులు నేరాలు చేసిన వారు సమాజంలో తిరుగుతూ రెచ్చ గొడుతుంటే చట్టం చూస్తూ ఊరుకోదని కందుల హెచ్చరించారు తెలుగుదేశం నాయకులును, కార్యకర్తలను ఇబ్బంది పెట్టినవారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని నారా లోకేష్ గతంలో చెప్పారని కందుల వేణు వర్ధన్ స్పష్టం చేశారు.

## గుంటూరులో స్వర్గీయ సంజీవయ్య జయంతి వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్**:గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 104వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా సునీల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14, 1921 కర్నూలు జిల్లా కల్లూరు పెద్దపాడు గ్రామంలో ముని దాసు సుంకముల దంపతులకు జన్మించారు. ఆ రోజుల్లోనే మద్రాస్ లా కాలేజీ నుండి లాయర్ డిగ్రీ పొందారు అని తెలియజేశారు. అనంతరం కూచిపూడి విజయమ్మ మాట్లాడుతూ మొట్టమొదట దళిత ముఖ్యమంత్రి ఆయనే అని పింఛన్ కార్యక్రమాలు మొదట ఆయనే ప్రవేశపెట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు లింగం చిత్తేశ్వరరావు రాచకొండ జానుబాబు, బోడపాటి నాగేశ్వరరావు, షేక్ బాషా, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలి : ఏడిఏ



**మాచవరం, మేజర్ న్యూస్** : పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా మీ రైతు సేవ కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ ( రైతు నమోదు)ను చేపించుకోవాలి. మీరు ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవడం వలన మీకు సెంట్రల్ గవర్నమెంట్ వారు, మరియు స్టేట్ గవర్నమెంట్ వారు ఇచ్చు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సన్న వడ్డీ పథకాలు పంట రుణాలు ఇలా తదితర పథకాలను మీరు పొందాలి అంటే పొలం ఉన్న రైతులు అందరు ఫార్మర్ రిజిస్ట్రీ చెపించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి వారు కే. రామమ్మ తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన డాక్యుమెంట్లు.

1.ఆధార్ కార్డు జిరాక్స్, 2.పొలం పాస్ బుక్ 1- బి, 3. ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్. ఇవి తీసుకొని మీరు త్వరితగతిన మీ మీ రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీని కంప్లీట్ చేసుకోవాలని మాచవరం మండలంలోని రైతులకు తెలియజేయడమైనది. పీఎం కిసాన్ పథకంలో లబ్ధిదారులు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని, మన మాచవరం మండలంలో 5680 మంది రైతులకు గాను 594 మంది రైతులను నేటి వరకు రిజిస్టర్ చేయడం జరిగిందని తెలిపారు.

# డాక్టర్ దామోదర్ సంజీవయ్య సేవలు శ్లాగనీయం

### జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**



లాయర్ గా ప్రాక్టీసు చేసి,రాజకీయ నాయకునిగా ఎదిగి తన 38వ ఏట ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి పిన్న వయస్సులోనే ఈ ఘనత సాధించిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో దామోదర సంజీవయ్య నిలిచారని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన%శీ% గా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూదామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో మాల దాసు కుటుంబంలో జన్మించారన్నారు. చిన్నతనంలో తన తండ్రి మరణించినప్పటకి తన అన్న సహకారంతో చదువుకుని, ఎన్నో ఉద్యోగాలు చేసి ముఖ్యమంత్రిగా ఎదిగి ఉదయ్ గారు అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించినా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఇన్ని పదవులు చేపట్టినప్పటికీ కూడా ఉండటానికి సొంత ఇల్లు లేదన్నారు. సమాజహితం కోసం ఆయన చేసిన నిస్వార్థ సేవకు తార్కాణంగా చరిత్రలో నిలిచిపోయిం దన్నారు. ఇటువంటి వ్యక్తులు, సేవకులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు నిర్మాణంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టును త్వరగా పూర్తయ్యేందుకు చాలా కృషి చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తుగా హైదరాబాద్ లోని నాంపల్లిలో పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా ఆయన స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ ఒడ్డున ఉన్న ఒక ఉద్యానవనానికి సంజీవయ్య ఉద్యానవనం అని పేరు పెట్టారన్నారు. కార్యక్ర ంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీఏఆర్) ఏ హనుమంతు, ఇన్చార్జి సీసీ శ్రీనివాస్ ఎంటి ఆర్ఐ శ్రీహరి రెడ్డి , పీఆర్ఓ తెనాలి విజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కమిషనర్ శ్రీనివాసులు




**నగుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్** : గుంటూరు నగర పరిధిలో అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలోనే ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా కెవిపి కాలనీ, నల్లచెరువు, శ్రీనివాసరావు తోట, హనుమాన్ నగర్, ముత్యలరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులైన రోడ్లు, డ్రైన్లు నిర్మాణ సమయాల్లోనే స్థానిక వార్డ్ సచివాలయ ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి పనులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపాలను గుర్తిస్తే సంబంధిత కార్యదర్శులు, ఏఈలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఇళ్ల మధ్యల్లో ఖాళీ స్థలాలు వలన చుట్టు పక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు ఫిర్యాదులు అందిస్తున్నారని, శానిటేషన్ కార్యద ర్శులు ఆయా స్థల యజమానులకు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, స్పందించని వారి స్థలాల్లో జిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయం పరిధిలోని ప్రతి వ్యాపార, వాణిజ్య సంస్థ డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలని, లేని వాటికీ వెంటనే దరఖాస్తు చేయించాలన్నారు. రోడ్ల పక్కన అనధికార క్రయ విక్రయ దుకాణాలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ మధుసూదన్, ఏసిపి మల్లిఖార్జున, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆనంద కుమార్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు ఘన నివాళి




**మంగళగిరి, మేజర్ న్యూస్** : పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన సీఆర్పీఎఫ్ జవాన్లకు మంగళగిరి రూరల్ మండలం పెదవడ్లపూడి బిజెపి కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షులు మారెళ్ళ సాంబశివరావు ఆధ్వర్యంలో శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సాంబశివరావు, బుద్ధంటి రవికిరణ్ , పడమట రాధాకృష్ణ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 14 2019 వ సంవత్సరంలో కాశ్మీర్ నుండి శ్రీనగర్ కు వెళు తున్న జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం మీద పుల్వామా జిల్లాలో ఉగ్రవాదులు చేసిన దాడిలో 40 మంది జవాన్లు వీరమరణం పొందడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీ బ్లాక్ డేగా జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. 40 మంది సైనికులు భౌతికంగా మరణించినప్పటికి 140 కోట్ల మంది భారతీయుల మనసుల్లో ఎప్పటికీ జీవించే ఉంటారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జవ్వాది అమ్మయ్య చౌదరి, వాసం శ్రీనివాసరావు, కటకం వెంకటేశ్వరావు, బుల్లా అంకబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు వినియోగించుకోవాలి




**తెనాలి, మేజర్ న్యూస్** : గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా పేర్కొన్నారు. స్విప్ కార్యక్ర మంలో భాగంగా మున్సిపల్ కార్యాల యంలో కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్, సచివాలయ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ గ్రాడ్యుయేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పోటీల్లో ఉన్న అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేయడం జరిగింద న్నారు. ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకు నేందుకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. 27వ తేదీన పోలింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల విధులకు హాజరయ్యేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ఎన్నికలు జరిగే కృష్ణా- గుంటూ రు జిల్లాల్లో పోటీ చేసే అభ్యర్థులపై ఎన్నికల కమిషన్ నిఘా ఏర్పాటు చేసిందన్నారు. స్క్వాడ్ విధులను నిర్వహించే వారు ఎప్పటికప్పుడు అన్ని విషయాలను అధికారులకు తెలియజే యాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సంజీవరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పనులు పరుగులు పెట్టించేలా ప్లాన్..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సాకారం దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన నుంచి రాజధానికి ఓ రూపు తేవాలని శ్రమిస్తున్న ప్రభుత్వం.. మూడేళ్లలో రాజధాని నగరాన్ని ఆవిష్కరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం ఎప్పుడు ఏ పనిచేయాలి? ఏ సమయానికి ఏ పని పూర్తవ్వాలనే దానిపై సమగ్రంగా టైం టేబుల్ రెడీ చేస్తోంది. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న పనులు ఖరారైన వెంటనే పరుగులు పెట్టించాలని చూస్తోంది.ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా ఫోకస్ చేస్తోంది. గత ఐదేళ్లలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృత్తం కారాదనే ఉద్దేశంతో పనిచేస్తున్న ప్రభుత్వం మూడేళ్లలో రాజధాని నగరానికి ఓ రూపు తేవాలని చూస్తోంది. నిధులు సిద్ధంగా ఉండటంతో చిత్తశుద్ధితో పనిచేసే కాంట్రాక్టు సంస్థల కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం రాజధాని పనులకు రూ.20 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచారు. అయితే ఎమ్మెల్సీ కోడ్ అడ్డుగా ఉండటంతో టెండర్ల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. మార్చి 8న కోడ్ ముగిసిన వెంటనే టెండర్ల ప్రక్రయను కొనసాగించి ఆ నెల 15 నాటికి కాంట్రాక్టు సంస్థలను ఎంపిక చేయాలని భావిస్తోంది. రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వం దాదాపు రూ.26 వేల కోట్లను సేకరించింది. మరో రూ.10 వేల కోట్లకు రుణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు రుణం మంజూరైంది. వీటితో పాటు కేఎఫ్ డబ్ల్యూ నుంచి మరో రూ.5 వేల కోట్లు రుణం తీసుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేవిధంగా హడ్కో మరో రూ.5వేలు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. దీంతో నిధుల సమీకరణ కూడా పూర్తయినట్లేనని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక టెండర్లు ఖరారు చేసి పనులను మొదలుపెట్టడమే ఆలస్యమంటున్నారు. వచ్చే ఉగాది నాటికి సీఆర్డీఏ కాంప్లెక్స్ లో పలు సంస్థలు విధులు నిర్వహించేలా పనులు పూర్తి చేసేందుకు సీఆర్డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. సీఆరీఏ భవన సముదాయంలో సీఆర్డీఏ, ఏడీసీతోపాటు మున్సిపల్ పట్టణాభివృద్ధి సంస్థ, కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినస్ట్రేషన్, టౌన్ అండ్ కంట్రీ ప్లాన్, మున్సిపల్ మంత్రి కార్యాలయంతో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన మిగిలిని అన్ని డిపార్టమెంట్లకు కార్యాలయాలు రెడీ చేస్తున్నారు. ఆ తర్వాత ఏడాదిన్నరలోగా అఖిల భారత సర్వీసు అధికారులు, ఎన్జీవో, గెజిటెడ్ ఆఫీసర్స్ టవర్స్, ప్రిన్సిపల్ సెక్రటరీ భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని నిర్ణయించు కున్నారని చెబుతున్నారు. రాజధానిలో ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చరులో భాగంగా నిర్మించే రోడ్లను కూడా ఏడాదిన్నరలోగానే పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అదేవిధంగా అత్యంత ప్రధానమైన సచివాలయ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలను రెండున్నరేళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. వీటికి ఇంకా టెండర్లు పిలవాల్సివుందంటున్నారు. ఎమ్మెల్సీ కోడ్ ముగిసిన వెంటనే ఈ పనులు అన్నీ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇక రాజధానిలో ప్రైవేటు సంస్థల పనులను కూడా సమాంతరంగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. రాజధానిలోని హెల్త్ సిటీలో ప్రఖ్యాత ఆస్పత్రుల నిర్మాణానికి భూములు కేటాయించడంతోపాటు వాటి పనులు తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతానికి బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి, ఎల్ వీ ప్రసాద్ ఐ హాస్పిటల్, మేదాంత, వోక్ హార్డ్ ఆస్పత్రులకు అనుమతులు ఇచ్చారు. మరోవైపు కేంద్ర సంస్థల నిర్మాణానికి 1,278 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన పనులతోపాటు ఇతర సంస్థలకు కేటాయించిన భూముల్లోనూ నిర్మాణాలు ఒకేసారి మొదలై.. నిర్దిష్ట సమయానికి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఘనంగా దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు పాముల కిషోర్ ఆధ్వర్యంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య 104 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ విలువలు చెప్పటమే కాదు విలువలు పాటించిన గొప్ప నాయకుడు దామోదర్ సంజీవయ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చాడని, గొప్ప మానవతావాదని, ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధించేందుకు అవినీతి నిరోధక శాఖను (ఏసీబీ) ఏర్పాటు చేశారని, సరోజినిదేవి కంటి ఆస్పత్రి, రవీంద్రభారతి, ఉపాధ్యాయులకు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోనే వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి వృద్ధులకు ఆసరాగా నిలిచాడని, కాపులకు రిజర్వేషన్స్ ఇచ్చిన నాయకుడని, దామోదర్ సంజీవయ్య బాటలోనే జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనసాగిస్తూ పాలనా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటీ కోర్డినేటర్ మునగావెంకట్, అధికార ప్రతినిధి అడపా వెంకట్, మండల నాయకులు వెంకటనరసమ్మ, గోనుగుంతల జానయ్య, తక్కెలపాడు ప్రెసెడెంటు లక్ష్మీనారాయణ, బొమ్మిరెడ్డి నాగరాజు, జాని, పులిబండ్ల ఖుషి, బండ్ల సాగర్, క్రాంతికుమార్ ప్రశాంత్, గుండా కార్తీక్, బండ్ల దావీదు, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు పళ్ల విభాగంలో వేటపాలెం ఫస్ట్

## ఫస్ట్ బహుమతి నరసింహారావు అందజేత



**మాచవరం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరం లో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 20వ వార్షిక కల్యాణ మహోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి.

**6 పళ్ళ విభాగములో....**

బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అప్తోట శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి ఎడ్ల జత 4 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి ని పల్నాడు జిల్లా మిర్చి ఎగుమతుల అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు 40 వేల రూపాయలు అందజేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామానికి చెందిన ఏరుకూరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోట పాలెం గ్రామానికి చెందిన రామినేని రత్తయ్య చౌదరి కంబైన్డ్ ఎడ్ల జత 37 73.7 అడుగుల ద్వారా ద్వితీ బహుమతి 30 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం కోదాడ గ్రామం చెందిన నల్లమాద ఉత్తమ పద్మావతి రెడ్డి ఎడ్ల జత 34 2 0 .1 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానం 25 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. కృష్ణాజిల్లా పెనుమూరు మండలం ఎనమలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీ కావ్య శ్రీ మధు ఎడ్ల చేత 33 96.1 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం 20వేల రూపాయలు కన్వెన్షన్ చేసుకున్నారు. పల్నాడు జిల్లా నకిరేకల్ మండలం చల్లగుండ్ల గ్రామానికి చెందిన మేక అంజిరెడ్డి ఎడ్లత 30 23.5 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానాన్ని 15 వేల రూపాయలు చేసుకున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి వసంతవరపు శ్రీ లాస్య శ్రీ మనోజ్ గ్రామానికి చెందిన ఎడ్లు, పల్నాడు జిల్లా మాచవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన మన్యం పల్లి యాన్ శ్విని, కమాండ్ ఎడ్ల చేత 23 39.5 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని పదివేల రూపాయలు చేసుకున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన యామని రామారావు ఎడ్ల జత 2000 అడుగుల దూరాన్ని లాగే ఏడో స్థానాన్ని 6000 రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా గురజాల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన మంతెన వెంకటరెడ్డి ఎడ్ల జత 15 28.3 అడుగుల దూరం లాగి ఎనిమిదో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

# గుంటూరు ఉప విద్యాశాఖధికారిగా ఏసురత్నం



**గుంటూరు మేజర్ న్యూస్ :** సీనియర్ మండల విద్యాశాఖాధికారి జి.ఏసురత్నంను గుంటూరు ఉప విద్యాశాఖధికారి గా నియమించడం పట్ల జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఏ. తిరుమలేష్, గుంటూరు తూర్పు మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ ఖుద్దూస్, గుంటూరు ఉర్దూ డి.ఐ ఎం.డి. ఖాసిం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ విద్యాభివృద్ధిలో తమ సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో డివిజన్‌ను విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆర్జెడి లింగేశ్వర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుకలను మర్యాదపూర్వకంగా కలిసి యేసు రత్నం కృతజ్ఞతలు తెలిపారు.

# క్వారీ తిరునాళ్ళకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకునే ప్రదేశాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ప్రదేశాలను కేటాయించాలని తెలిపారు. ఈ తిరునాళ్ళ నిర్వహించే దేవాలయం గుంటూరు – తెనాలి ప్రధాన రహదారికి వెంబడి వుండటం వలన ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం వుంటుంది కావున ముందస్తు ప్రణాళికలు రూపొందించి తగినంత మంది పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్ నిర్వహణ చేపట్టి, వాహనాలను వేరే మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సూచించారు.కిందటి ఏడాది ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తింది, ఎందుకు తలెత్తింది అని పరిశీలించి మరల ఆ సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. భక్తులకు, సందర్శకులకు ఇబ్బందులు తలెత్తకుండా, అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రభల నిర్వాహకులు తమ ప్రభలను నిలుపుకోవడానికి నిర్ణీత స్థలం కేటాయించాలని, ప్రతి ప్రభ వద్ద నిర్వహకులచే డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆలయ ప్రాంగణంలో దీప స్థంబ నిర్మాణానికి ఎస్పీ భూమిపూజ చేసినారు.మార్గ మధ్యలో నారకోడూరు గ్రామంలోని ప్రధాన జంక్షన్ వద్ద, నారా కోడూరు – తెనాలి రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవలసిన పలు సూచనలను పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు.కార్యక్రమంలో ఎస్పీ పాటు ట్రైన్ ఐపిఎస్ దీక్ష, తెనాలి డిఎస్పి జనార్దన్ రావు,ఆలయ ఈవో శ్రీ రామ కోటేశ్వరావు, పొన్నూరు రూరల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ బి2 సిఐ రాంబాబు, చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ, ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై సర్టిఫికెట్లు పోయినా పర్లేదు.. అపార్ ఐడి ఉంటే చాలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థు లందరికీ 'అపార్ ఐడీ' అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు, కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ వన్ నేషన్–వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ.. అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది. అందులోభాగంగానే అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ. ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది. విషయాన్ని రెండ్రోజుల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు. 100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

# అఖిల భారత అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో ఎస్ఆర్ఎం సత్తా

## ఫుట్ బాల్, బాడ్మింటన్, బాస్కెట్ బాల్ పోటీల్లో విన్నర్స్

**మంగళగిరి మేజర్ న్యూస్:**

అమరావతిలోని వీఐటీ యూనివర్సిటీలో ఈ నెల 11,12 తేదీల్లో జరిగిన ఆఖిల భారత అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు మెరుపులు మెరిపించి పలు క్రీడల్లో విన్నర్స్ గా నిలిచారు. పురుషుల ఫు ట్ బాల్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం జట్లు విన్నర్స్ గా నిలిచి రూ.30 వేల ప్రైజ్ మనీని గెల్చుకున్నాయి. అదేవిధంగా మహిళల బాడ్మింటన్ పోటీల్లోనూ ఎస్ఆర్ఎం జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.10 వేల నగదు





పారితోషికాన్ని, ట్రోఫీని కైవసం చేసుకుంది. బాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ పోటీల్లో ఇదే యూనివర్సిటీకి చెందిన క్రీడాకారులు రన్నర్స్ గా నిలిచారు. వాలీబాల్ ఫైనల్ పోటీల్లో ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన మేల్, ఫిమేల్ జట్లు రన్నర్స్ గా నిలిచి రూ.31 వేల నగదు బహుమతిని దక్కించుకున్నాయి. పురుషుల బాస్కెట్బాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్టు రన్నర్స్ గా నిలిచి రూ. 15000 నగదు బహుమతితో పాటు షీల్డ్ ను దక్కించుకుంది. అదేవిధంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకూ వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో కూడా ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. యోగా, వాలీబాల్, బాస్కెట్ బాల్ పోటీల్లో విద్యార్థులు రన్నర్ గా నిలిచి మొత్తం రూ. 60 వేల నగదు పారితోషికాన్ని గెల్చుకున్నారు. చెస్, 100 మీటర్ల పరుగు పందెంలోనూ ఇక్కడి విద్యార్థులు రజిత పతకాలను కైవసం చేసుకున్నారని యూనివర్సిటీ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి పేర్కొన్నారు. యూనివర్సిటీ కోచ్లు వంశీ, శ్రీనాథ్, షేక్ పిరోళ్లు క్రీడా జట్లకు మేనేజర్లుగా వ్యవహరించారు. విజేతలను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ లాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరాలు ప్రశంసించారు.




# కెఎల్ యులో ఎన్ సిసి క్యాడెట్ల అవగాహనా సదస్సు




**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ఎన్ సిసి 10 ఆంధ్రా బాలికలు, 22 ఆంధ్రా బెటాలియన్ ల క్యాడెట్ల కు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్ సిసిలో క్యాడెట్లు రాయనున్న బి, సి సర్టిఫికేట్ పరీక్షలపై అవగాహన కల్పించారు. మెరుగైన గ్రేడ్ సాధించేందుకు పలు సూచనలను చేశారు. అనంతరం ఆయన భారత వీర జవాన్ల త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్ది సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఎన్ సిసి లెఫ్టినెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి శిబిరానికి హాజరైన విద్యార్థులకు అభినందనలు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

జాతీయ స్థాయి సమైఖ్యతా శిబిరానికి కెఎల్ యూనివర్శిటీ నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యూనివర్శిటీ యాజమాన్యం శుక్రవారం అభినందనలు తెలిపింది. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ లోని వై.ఎన్ కళాశాలలో 7 రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి సమైఖ్యతా శిబిరానికి శాస్త్రీయ నృత్య విభాగం నుంచి పి.నందిని, సంస్కృతి, సాంప్రదాయాలు విభాగం నుంచి కె.సాయిచైతన్య హాజరయ్యారని వర్శిటీ ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు శుక్రవారం తెలిపారు. నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు భారతదేశంలోని పది రాష్ట్రాల నుంచి ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారన్నారు. దేశంలోని విభిన్న ప్రాంతాల నుండి యువతను ఒకచోటకు చేర్చి, వారి మధ్య జాతీయ ఐక్యత, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించటమే శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. ఎంహెచ్ఎస్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, కళలను ఇతర ప్రాంతాల యువతకు పరిచయం చేయడంతో పాటు వారిలో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసి సమాజానికి సేవ చేసే విధంగా ప్రోత్సహించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ సేవా ప్రాజెక్టులు, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాల్లో యువత పాల్గొనడానికి అవకాశం కల్పించడం ఈ శిబిరం లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైన వాలంటీర్లను వర్శిటీ ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్ది సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.జోనితిన్ తదితరులు అభినందించారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ సంజీవయ్య జయంతి వేడుకలు




**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్ నందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య104 వ, జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన ఖ్యాతికెక్కారన్నారు. తన పదవీకాలంలో అనేక విప్లవాత్మక పథకాలతో ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. తను నమ్మిన విలువలకు జీవితాంతం కట్టుబడిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బడుగు, బలహీన వర్గాల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందరావు, ఏఐఎం జిల్లా అధ్యక్షులు బండ్లమూడి చక్రి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మధుబాబు, మొహిద్దిన్ భాష, పెద్ద రంగయ్య, దాసు, మనోజ్, హనోక్, కిషోర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలి

### - ప్రచారం నిర్వహించిన కూటమి నాయకులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు మంగళగిరి పట్టణంలో శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ద్వారకానగర్ లోని చైతన్య స్కూలు, వీవర్స్ కాలనీలోని ప్రగడ కోటయ్య దామర్ల రమకాంత్ మున్సిపల్ హైస్కూలు, సీకే హైస్కూలు, విటిజేయం? ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ మాజీ మంత్రి ఆలపాటి రాజాకు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, ఎంటీఎంసీ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, ఉపాధ్యక్షులు షేక్ కైరుల్లా, కార్యదర్శి తిరుమలశెట్టి మురళీకృష్ణ, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు డాక్టర్ తుల్లిమిల్లి రామకృష్ణ, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు వాకా మాధవ్ రావు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షుడు దామర్ల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు కాంద్రు భాను కిషోర్, గోసాల రాఘవ, నల్ల గొర్ల శివరామకృష్ణ, బాపనపల్లి వాసు, మన్యం రమేష్ బాబు, ఏపీ రామకృష్ణ తాడి బోయిన వెంకటేశ్వరరావు, కంతేటి వెంకటేశ్వరావు, ఉడతా లావణ్య, వంగర సదాశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ డే వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని పూల మార్కెట్ సెంటర్ అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన స్థానిక ఈద్గా షాదీ మహల్ లో జరిగే టైలర్స్ డే వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టైలర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ హాజరవుతున్నార న్నారు. టైలర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను అసోసియేషన్ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని టైలర్స్ అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, అసోసియేషన్ నాయకులు షేక్ రజాక్, నల్లమోలు సుబ్రమణ్యం, తిరువీధుల భావన్నారాయణ, చాదరాసుపల్లి భాస్కరరావు, మర్రి శివ బ్రహ్మం, తిరువీధుల సాంబశివరావు, ఎస్.కె అలీ, నేరెళ్ళ యల్లమందరావు, తాడికొండ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సోర్స్ -రీ సోర్స్ ను వేగంగా, బలంగా ముందుకు తీసుకెళ్లాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, గుంటూరు నగరంలో ప్రతి ఒక్కరినీ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నోడల్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై శుక్రవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్, ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛాంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక థీమ్ ను ప్రభుత్వం ప్రకటిస్తుందని, ఫిబ్రవరి నెలకు –సోర్స్ – రీ సోర్స్– ని ప్రకటించిందన్నారు. శనివారం నోడల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి తడి పొడి వ్యర్ధాల విభజన, హెూం కంపోస్ట్ తయారీ, ర్యాలీల ద్వారా సచివాలయ కార్యదర్శులు, కార్మికులు స్థానిక ప్రజలకు అవగాహన కల్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా మాస్ క్లీనింగ్ చేసుకునేలా తెలియ చేయాలన్నారు. ఎన్నికల నిబందనావలి అమలులో ఉన్నందున అందుకు తగిన విధంగా నిబందనలు పాటిస్తూ ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. వార్డ్ సచివాలయాల వారీగా చేపట్టిన కార్యక్రమాలను స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలి

**-ఉన్నత విద్యా మండలి కార్యదర్శి కృష్ణమూర్తి కి మెమోరాండం అందచేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఎన్నికల ముందు పీజీ సెట్ ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమేనని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి అన్నారు.శుక్రవారం మంగళగిరి నగర పరిధిలోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో కార్యదర్శి కృష్ణమూర్తికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ ఎన్నికల ముందు పీజీ సెట్ ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమే అని అన్నారు. 2021 సంవత్సరం ముందు పీజీ సెట్ ల నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించే వారని, 2021 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారన్నారు. ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం వల్ల 2021 నుండి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో 30 శాతం నుండి 40శాతం అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ ఖాళీ ప్రదేశాలుగా మారుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల హామీల లో భాగంగా నారా లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి ఏ యూనివర్సిటీకి యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఇటీవల ఉన్నత విద్యామండలి విడుదల చేసిన వివిధ కోర్సులకు సంబంధించిన ప్రదేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ లో పీజీ సెట్ పాత పద్ధతిలో ఉమ్మడిగానే ఉందని ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ సెట్ నిర్వహించుకోవడానికి అవకాశం లేదని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కూడిన నూతన జాతీయ విద్యా విధానాన్నే కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం ద్వారా 50% శాతం పైగా డిపార్ట్మెంట్లల్లో అడ్మిషన్స్ లేక ఉన్న సందర్భంలో మళ్ళీ కామన్ పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విశ్వావిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలనీ తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. మెమోరాండం అందచేసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్, నాయకులు డేవిడ్, గౌతమ్, సాగర్, రాహుల్ పాల్గొన్నారు.

## నిస్వార్థంగా పనిచేసే లక్ష్మణరావును గెలిపించండి


**మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం**



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఈనెల 27వ తేదీన జరిగే కృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ నుండి పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు తిరిగి గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం కోరారు. కేయస్ లక్ష్మణ్ రావు గెలుపు కోసం శుక్రవారం నగరంలోని అన్ని ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నుండి నేటి వరకు పిడిఎఫ్ తరుపున ఎవరు గెలిచినా, ఎన్నిసార్లు గెలిచిన అవినీతికి దూరంగా ఉంటూ ప్రజల పక్షాన నిజాయితీగా పోరాటం చేశామ న్నారు.వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పిడిఎఫ్ సభ్యులు పోటీ చేసే ప్రసక్తే లేదని అన్నారు.ప్రజల సమస్యలపై పోరాడేందుకు లక్ష్మణరావు పోటీ చేస్తున్నాడు అని అన్నారు. శాసన మండలి రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలు కాపాడటం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిందని అన్నారు.ఆ లక్ష్యం నెరవేర్చవలసిన భాద్యత గ్రాడ్యుయేట్ లపై ఉందని అన్నారు.2007 నుంచి సామాన్యులకు,రైతులకు నిరుద్యోగులకు,కార్మికులకు ఉద్యోగులకు, పెన్షనర్లకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా పనిచేస్తున్న లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ బాద్యులు కైలాస్ నాథ్ , ప్రజా సంఘ నాయకులు సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి కుమారుడైన భావనారుషి స్వామి



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో జరుగు శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక రెండు రామ మందిరం ల వద్ద వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత భావనా రుషి స్వామివార్ల మూలవిరాట్లకు అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భావనా రుషి స్వామి, శ్రీ భద్రావతి దేవి వార్లను పెళ్లి కుమారునిగా, పెళ్లి కుమార్తెగా పురోహితుల వేదమంత్రాలు మధ్య అలంకరించారు. ఉత్సవ కైంకర్యపరులు డాక్టర్ తాడిపర్తి మురళి వెంకటేశ్వరరావు, విజయభారతి , డాక్టర్ తాడిపర్తి శ్రీనివాసమూర్తి దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చింతకింది కనకయ్య, ఉపాధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్ సహాయ కార్యదర్శి రామనాథం పూర్ణచంద్రరావు మునగపాటి వెంకటేశ్వరరావు, వంగర లక్ష్మయ్య, జంజనం భిక్ష రావు, తిరువీధుల కిరణ్, తేడా త్రిమూర్తులు, కొల్లి శివాజీ,వెనిగళ్ళ హనుమంతరావు, దామర్ల ఉమా మహేశ్వరరావు, కొల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం



తాడేపల్లి,మేజర్ న్యూస్:

సీతానగరం ప్రకాశం బ్యారేజి వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు తాడేపల్లి సీఐ బి కళ్యాణ్ రాజు తెలిపారు.శుక్రవారం కృష్ణానది ప్రకాశం బ్యారేజి నాలుగవ గేటు దగ్గర మృతదేహం ఉన్నట్లు స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న తమ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సీఐ కళ్యాణ్ రాజు కోరారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ సంజీవయ్య జయంతి వేడుకలు




**గుంటూరు, రూరల్ మేజర్, న్యూస్ :**

గుంటూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 104వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా సునీల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14, 1921 కర్నూలు జిల్లా కల్లూరు పెద్దపాడు గ్రామంలో ముని దాసు సుంకముల దంపతులకు జన్మించారు.

ఆ రోజుల్లోనే మద్రాస్ లా కాలేజీ నుండి లాయర్ డిగ్రీ పొందారు అని తెలియజేశారు.

అనంతరం కూచిపూడి విజయమ్మ మాట్లాడుతూ మొట్టమొదట దళిత ముఖ్యమంత్రి ఆయనే అని పింఛన్ కార్యక్రమాలు మొదట ఆయనే ప్రవేశపెట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు లింగం చిత్తేశ్వరరావు రాచకొండ జానుబాబు, బోడపాటి నాగేశ్వరరావు, షేక్ బాషా, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# ఘనంగా దిడుగు మాజీ సర్పంచ్ మనవడి పెళ్లి

### హాజరైన పలు విచారణ గురువులు

### గుంటూరు పీఠాధిపతి చేతుల మీదుగా పెళ్లి కార్యక్రమం



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

దిడుగు గ్రామ మాజీ ప్రెసిడెంట్ పిల్లి మరియ సుందరి మనవడు హార్వెస్ట్ స్కూల్ డైరెక్టర్ పిల్లి పీటర్ బోసు బాబు, చిన్న కుమారుడు అనన్యదీప్, విమల వివాహం శుక్రవారం బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ వివాహ కార్యక్రమానికి గుంటూరు పీఠాధిపతి చిన్న బత్తిని భాగ్యయ్య హాజరై నవ వధూవరులను ఆశీర్వదిస్తూ దివ్య బలి పూజను సమర్పించారు. పీఠాధిపతి భాగ్యయ్యా ను చూడడానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా భాగ్యయ్య మాట్లాడుతూ దిడుగు గ్రామం అంటే తనకు ఎంతో ప్రత్యేకమైనదని గతంలో బోసు బాబు పెద్ద కుమారుడు సందీప్ వివాహానికి హాజరవుగా ఇప్పుడు చిన్న కొడుకు వివాహానికి ఎంతో బిజీ షెడ్యూల్లో కూడా హాజరవాల్సి వచ్చిందన్నారు. అనంతరం పిల్లి పీటర్ బోస్ బాబు కుటుంబం పీఠాధిపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రిస్టియాన్ మైనారిటీ చైర్మన్ మద్దిరాల మ్యాని అత్తలూరు విచారణ గురువులు,చాట్ల కస్పర్,తో పాటు పలు విచారణలకు సంబంధించిన గురువులు శరత్, మంటి బాబు, పిల్లి అంతోను, మెరుగుమాళ్ళ ప్రసాద్, తోట మరిదాస్, కసిరెడ్డి జోసఫ్ రెడ్డి, తో పాటు అత్తలూరు బాల మరియా నిలయం సిస్టర్లు లూర్దు మేరీ సోఫియా,పరిమళ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మంచినేని రాజా, బండి శ్రీను, కడియాల చంద్రరావు, కామల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అభినందన సభ

**వినుకొండ మేజర్ న్యూస్**



వినుకొండ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వర ఆధ్వర్యంలో వినుకొండ బాబు జగ్జీవన్ రావ్ కాలనీ నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మాదిగ ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మంద కృష్ణ 30 సంవత్సరాలు యస్. సి . రిజర్వేషన్ కోసం పోరాట స్ఫూర్తిని గుర్తించి పద్మ శ్రీ అవార్డు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు మరియు వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాదిగ బిడ్డలు అందరూ ఆయనకు అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి. కోటేశ్వరరావు, వినుకొండ మండలం మాజీ ఎంపీపీ దారియేముల. సుబ్బయ, వినుకొండ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గర్నిపూడి ఈశ్వరయ్య , గుంజరి పున్నయ్య , కట్టెంపూడి బర్ల, దొరట్ల. మన్నిబాబు, సంపంగిల, ప్రసద్,శ్రీరా ములు రాంబాబు, సంపంగి పెద్ద నరసయ్య, పత్రా లింగయ్య, సంపంగిల శివ , దాసరి రాజేష్ తది తరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ సభ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు రావు. తదితరులు పాల్గొన్నారు

# స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్ధికాభివృద్ధికి కృషి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్ధికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ ప్లాట్ ఫారం లో ఒకే రోజు లక్ష ఉత్పత్తులను అమ్మకం చేయడం ద్వారా గిన్నీస్ రికార్డ్ సాధించడానికి ఆర్.పి.లు గుంటూరు నగరంలో సభ్యులను భాగస్వాములను చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మెప్మా సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మెప్మా సిఎంఎంలు, సిఓలు, ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ఆన్ లైన్ ఈ-కామర్స్ ద్వారా ఒకే



రోజు లక్ష ఉత్పత్తులను అమ్మకం చేయడం ద్వారా షుమారు రూ.1 కోటి ఆదాయం సభ్యులకు అందేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 16 నుండి ఉత్పత్తుల కొనుగోలుకు ఆర్డర్లను ప్రీబుకింగ్ ఆప్షన్ ఇవ్వబడుతుంద న్నారు. గుంటూరు నగర అభివృద్ధిలో రాబోయే కాలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాము లను చేస్తామని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే ఈ కామర్స్ అమ్మకాల్లో గుంటూరు నగరంలోనే లక్ష మందితో ఉత్పత్తులు అమ్మకం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, మెప్మా పిడి విజయలక్ష్మీ, ఉపా సెల్ పిడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో మంచినీటి సరఫరా నిలుపుదల

**కమీషనర్ బి. శేషన్న**

**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టణంలోని ఐతానగర్ లో రక్షిత మంచినీటి పైప్ లైన్ లీకుల మరమ్మత్తుల నిమిత్తం శనివారం పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా నిలిపివేయనున్నట్లు కమిషనర్ బి శేషన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా పట్టణ పరిధిలోని ఒకటి నుండి 20 వార్డులు, 35 నుండి 40 వార్డులు మంచినీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ

**ఎంఈఓ 2 శ్రీధర్**



**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ 2 డి శ్రీధర్ అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్షన్ బి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని ఉద్దేశంతో మండలంలోని 63 కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. సూపర్వైజర్ అన్నపూర్ణ మాట్లాడుతూ డిజిటల్ తెరపై వివరిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆరు సంవత్సరాలు లోపు వయసు కలిగిన విద్యార్థులకు పోషణ తో పాటు విద్యను అందించాలని తెలియజేశారు. 0-3 సంవత్సరాలలోపు చిన్నారులకు నవచేతన విద్య విధానం ద్వారా మూడు నుంచి3 -6 సంవత్సరాలలో పిల్లలకు ఆదర్శ ల విధానం గురించి వివరించడం జరిగిందన్నారు

## గంగిరెడ్డిపాలెం గ్రామంలో 80 మందికి కంటి వైద్య పరీక్షలు



**మాచవరం,మేజర్ న్యూస్**

మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలో ఎల్ వి ప్రసాద్ ధూళిపాల హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 80 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు శుక్లాలు ఉన్న 15 మందికి మెరుగైన వైద్యం కంటి ఆపరేషన్ కొరకు దూళిపాల ఎల్వి ప్రసాద్ హాస్పిటల్కు రిఫర్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు యారాసి నరేంద్ర కళ్ళం అప్పారావు రాయల వెంకటేశ్వర్లు యారాశి నారాయణ బిల్లిగుంట శ్రీనివాసరావు ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## దామోదర సంజీవయ్య 105వ జయంతి

**నరసరావుపేట, మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్య మంత్రి మరియు తొలి దళిత ముఖ్య మంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక నరసరావుపేట కలెక్టర్ కార్యాల యములోని గుర్రం జాషువా కళ్యాణ మండపములో పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ.పి. అరుణ్ బాబు శ్రీ దామోదర సంజీవయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవిన్యూ అధికారి మురళి, రెవిన్యూ డివిజినల అధికారులు మధు లత, రమాకాంత్ రెడ్డి, మురళి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం దామోదర సంజీవయ్య

## వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ





**గుంటూరు మేజర్ న్యూస్ :**

నిజాయితీకి నిలువుటద్దం మాజీ ముఖ్యమంత్రి దామోదర సజీవయ్యని వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 14వ జయంతి వేడుకను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం వీసీకే పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కె.జయసుధ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నీతి నిజాయితీలకే కాక పాలనా అధ్యక్షతకు పెట్టింది పేరని ప్రశంసించారు. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్యని తెలిపారు. అఖిలభారత్ కాంగ్రెస్ పార్టీ(ఎఐసిసి) అధ్యక్షుడిగా కూడా పని చేశారని గుర్తు చేశారు. దేశంలో తొలిసారిగా కార్మికులకు బోనస్ పథకాన్ని తీసుకొచ్చిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి దామోదర సంజీవయ్య అని ఆమె గుర్తు చేశారు. దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సంజీవయ్య రాష్ట్ర ప్రభుత్వం పండుగగా చేయడం చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపూరు నాయకులు పార్టీ వాళ్ళ కోటేశ్వరరావు, భీమ్సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నీలాంబరం, బీఎస్పీ నాయకులు చిలతరగండ్ల వాసు, సముద్రాల చిన్న కోటేశ్వరరావు, డేన్నిస్ రాయ్, జాతీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు నామతోటి ఉదయ శంకర్, కార్యంశెట్టి ఆనంద్, బహుజన నాయకులు ఉగ్గం సాంబశివరావు, పీవీ రమణయ్య గంగోలు శామ్యూల్, వై.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు పల్లవి భాగంలో వేటపాలెం ఫస్ట్

## ఫస్ట్ బహుమతి నరసింహారావు అందజేత



**మాచవరం మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మాచవరం లో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 20వ వార్షిక కల్యాణ మహోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు హోరా హోరీగా కొనసాగుతున్నాయి.

**6 పళ్ళ విభాగములో....**

బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అప్తోట శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి ఎడ్ల జత 4 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి ని పల్నాడు జిల్లా మిర్చి ఎగుమతుల అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు 40 వేల రూపాయలు అందజేశారు. పల్నాడు జిల్లా పెద కూరపాడు మండలం పెదకూరపాడు గ్రామానికి చెందిన ఏరుకూరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోట పాలెం గ్రామానికి చెందిన రామినేని రత్తయ్య చౌదరి కంబైన్డ్ ఎడ్ల జత 37 73.7 అడుగుల ద్వారా ద్వితీ బహుమతి 30 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం కోదాడ గ్రామం చెందిన నల్లమాద ఉత్తమ పద్మావతి రెడ్డి ఎడ్ల జత 34 2 0 .1 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానం 25 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. కృష్ణాజిల్లా పెనుమూరు మండలం ఎనమలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీ కావ్య శ్రీ మధు ఎడ్ల చేత 33 96.1 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానం 20వేల రూపాయలు కన్వెన్షన్ చేసుకున్నారు. పల్నాడు జిల్లా నకిరేకల్ మండలం చల్లగుండ్ల గ్రామానికి చెందిన మేక అంజిరెడ్డి ఎడ్లత 30 23.5 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానాన్ని 15 వేల రూపాయలు చేసుకున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి వసంతవరపు శ్రీ లాస్య శ్రీ మనోజ్ గ్రామానికి చెందిన ఎద్దు, పల్నాడు జిల్లా మాచవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన మన్యం పల్లి యాన్ శ్విని, కమాండ్ ఎడ్ల చేత 23 39.5 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని పదివేల రూపాయలు చేసుకున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన యామని రామారావు ఎడ్ల జత 2000 అడుగుల దూరాన్ని లాగే ఏడో స్థానాన్ని 6000 రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా గురజాల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన మంతెన వెంకటరెడ్డి ఎడ్ల జత 15 28.3 అడుగుల దూరం లాగి ఎనిమిదో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

## పోలీస్ కవాతు విధినిర్వహణలో
# భాగంగా అలవర్చుకోవాలి

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**తెనాలి, మేజర్ న్యూస్ :** మార్చింగ్ వెపన్ డ్రిల్ ద్వారా పోలీసుల శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మనోల్లాసం మెరుగుపడతాయని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నేపథ్యంలో స్థానిక వివిస్సార్ అండ్ ఎన్ వి ఆర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం పోలీస్ పెరేడ్ నిర్వహించారు. ప్రత్యేకించి ఎఆర్ పోలీసులు నిర్వహించిన పెరేడ్ లో ఎస్పీ సతీష్ కుమార్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు విధుల్లో భాగంగా ప్రతి శుక్రవారం పోలీస్ పెరేడ్ నిర్వహిస్తామన్నారు. మార్చింగ్, వెపన్ డ్రిల్ పోలీసుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం మెరుగుపడతాయన్నారు. కేసుల పరిష్కారం విషయంలో పోలీసులు వ్యవహరించాల్సిన తీరు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలపై సూచనలు చేసినట్లు చెప్పారు. గుంటూరు జిల్లాలోని మూడు సబ్ డివిజన్లు పరిధిలో ఇటీవల పెరేడ్ నిర్వహించామన్నారు. తెనాలి డివిజన్ పరిధిలో సుమారు 185 మంది ఎఆర్, సివిల్ పోలీసులు మార్చింగ్ లో పాల్గొన్న ట్లు తెలిపారు. స్నేహపూర్వకంగా సమస్యలు పరిష్కారానికి పోలీసు శాఖ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం పట్టణంలోని ఆటో డ్రైవర్లతో సమావేశమై, వారికి పలు సూచనలు చేశారు. ప్రయాణీకుల పట్ల వినయ విధేతలు చూపాలన్నారు. దురుసుగా ప్రవర్తించే ఆటో డ్రైవర్లెలపై శాఖా పరంగా చర్యలుంటాయని, విధిగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు, పోలీస్ రిజిష్టర్ సీరియల్ నెంబర్, ప్రయాణీకులకు కనిపించేలా ఆటోలో ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ఆటో ప్రయాణం పట్ల ప్రయాణీకులకు, భద్రత ఉందన్న నమ్మకం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎ.ఆర్ అడిషనల్ ఎస్పి,ఎ.హనుమంతు, ట్రైనీ ఎస్పి దీక్ష, తెనాలి డీఎస్పీ బి జనార్ధనరావు, సిఐ లు వి మల్లికార్జునరావు, కె రాముల నాయక్, ఎస్ రమేష్ బాబు, ఎ.ఎర్ సిఐ లు, ఎస్ఐ లు సిబ్బంది పాల్గున్నారు.

# మనసున్న మారాజు నసీర్ అన్న!

- గుంటూరు తూర్పులో ఘనంగా ఎమ్మెల్యే నసీర్ జన్మదిన వేడుకలు
- అనేక చోట్ల అన్నదానాలు, దుస్తుల పంపిణీ చేపట్టిన అభిమానులు
- కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టిన కూటమి నాయకులు, కార్యకర్తలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో చరిత్ర తిరగరాసిన ప్రజా నాయకుడు డైనమిక్ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అని కూటమి నేతలు కొనియాడారు. శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా కేక్ లు కట్ చేసి, స్వీట్లు పంపిపెట్టారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో పేదలకు అన్నదానం చేశారు. అనంతరం దుప్లట్లు, నూతన వస్త్రాలు బహూకరించారు. పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అభివృద్దే ధ్యాసగా, సంక్షేమమే శ్వాసగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు సేవలందిస్తోన్న నాయకుడు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పులో 25 ఏళ్ల చరిత్రను తిరగరాసి తెలుగుదేశం జెండాను రెపరెపలాడించారని, పార్టీ నాయకులు, కార్యకర్తల గుండెల్లో సంతోషాలు నింపారని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి ప్రజా నాయకుడు మారేన్నోపుట్టిన రోజు జరుపుకోవాలని ఆ దవుడుని ప్రార్థించామన్నారు. ఇలా మనసున్న మారాజు నసీర్ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ కథనాల్లో వాస్తవం లేదు - గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం అంటూ ప్రసార మాధ్యమాల్లో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని, దీనిపై గుంటూరు జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావలసిన అవసరం లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో జీబీఎస్ సిండ్రోమ్ తో ఒకరు చికిత్స పొందుతున్నారని, ఈ వ్యాధి లక్షణాలు లక్షలో ఒక్కరికి మాత్రమే కనిపిస్తాయని తెలిపారు. ఈ వ్యాధి వల్ల ఎటువంటి ప్రమాదం లేదని ఈ వ్యాధి ఒకరి నుండి ఒకరికి సోకేది కాదని ఇది బ్యాక్టీరియల్ డిసీస్ అని అన్నారు. బర్డ్ ఫ్లూకు, జీబీఎస్ సింద్రోమ్ కు సంబంధం లేదని వివరించారు. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాలపై నిశితంగా పరిశీలించాకే కథనాలు ప్రసారం చేయాలని ఈ సంర్భంగా ఆయన విన్నవించారు. జీబీఎస్ సింద్రోమ్ కేసుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల వరకు ఖర్చు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ఖర్చుకు వెనకాడవద్దని సీఎం చంద్రబాబు నాయుడు సూచించినట్లు వెల్లడించారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9676743627 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి (కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పొన్నూరు రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్: 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |